# శ్రీమద్భగవద్గీత : 17 వ అధ్యాయం

# శ్రద్ధాత్రయ విభాగ యోగం



: వ్యాఖ్యాత :

**“అభినవ వ్యాస“, “జ్ఞానప్రపూర్ణ“**

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]**

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.


Website : WWW.SRICHALAPATHIRAO.COM

Email : care@srichalapathirao.com

Contact : +91 80085 39770 / +91 98862 65225


WWW.SRICHALAPATHIRAO.COM


పూజ్య గురుదేవులు
జ్ఞానప్రపూర్ణ
శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు B.Sc., (Ag)
వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట
Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716
Email : care@srichalapathirao.com
Visit www.srichalapathirao.com to listen Pravachanas

# ఓం శ్రీ కృష్ణపరబ్రహ్మణేనమః

# శ్రీమద్భగవద్గీత

# అథ సప్తదశోధ్యాయః

# శ్రద్ధాత్రయవిభాగ యోగః

**అర్జున ఉవాచ:**

శ్లో || యే శాస్త్ర విధి ముత్సృజ్య
యజంతే శ్రద్ధ యాఽన్వితాః ।
తేషాం నిష్టాతు కా కృష్ణ !
సత్త్వ మాహో రజ స్తమః || (1)

**తా||** అర్జునుడంటున్నాడు, కృష్ణా! ఎవరైతే శాస్త్రవిధిని పాటించకుండా శ్రద్ధతో ఆరాధిస్తారో అట్టివారి నిష్ఠ ఎలాంటిది! అది సాత్త్వికమా? రాజసికమా? తామసికమా?

**శ్రీ భగవానువాచ :-**

శ్లో || త్రివిధా భవతి శ్రద్ధా
దేహినాం సా స్వభావజా ।
సాత్త్వికీ రాజసీ చైవ
తామసీ చేతి తాం శృణు || (2)

WWW.SRICHALAPATHIRAO.COM



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9538858115

**తా||** భగవానుడంటున్నాడు; మానవుల స్వభావం వల్ల పుట్టిన శ్రద్ధ సాత్త్వికము, రాజసికము, తామసికము అని మూడు విధాలుగా ఉంటుంది. వాటిని గురించి విను.

శ్లో|| సత్త్వాను రూపా సర్వస్య
శ్రద్ధా భవతి భారత! |
శ్రద్ధామయోఽయం పురుషః
యో యచ్ఛ్రద్ధః స ఏవసః || (3)

**తా ||** సర్వజీవులకు వారివారి అంతఃకరణాన్ని బట్టి శ్రద్ధ ఉంటుంది. మానవులందరూ శ్రద్ధామయులే ఎవరి శ్రద్ధను బట్టి వారి వ్యక్తిత్వం ఉంటుంది.

శ్లో|| యజంతే సాత్త్వికా దేవాన్
యక్ష రక్షాంసి రాజసాః |
ప్రేతాన్ భూత గణాం శ్చాన్యే
యజంతే తామసా జనాః || (4)

**తా ||** సాత్త్వికులు దేవతలను ఆరాధిస్తారు. రాజసికులు యక్ష రాక్షసులను, ఇతర తామసిక జనులు భూత ప్రేత గణాలను ఆరాధిస్తారు.

శ్లో|| అశాస్త్ర విహితం ఘోరం
తప్యంతే యే తపో జనాః |
దంభాహంకార సంయుక్తాః
కామరాగ బలాన్వితాః || (5)



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9538858115

WWW.SRICHALAPATHIRAO.COM

**శ్లో|| కర్శయంతః శరీరస్థం**

**భూత గ్రామ మచేతసః |**

**మాం చైవాంత శ్శరీరస్థం**

**తాన్ విద్ధ్యా సుర నిశ్చయాన్ ||** **(6)**

**తా||**దంభాహంకారాలతోను, బలమైన కామరాగాలతోను కూడి అవివేకంతో, శరీరంలోని జీవకణాలను, శరీరంలో ఉండే నన్ను కూడా హింసపెడుతూ, శాస్త్ర విరుద్ధమైన, క్రూరమైన తపస్సులను ఏ జనులు చేస్తుంటారో వారంతా ఆసురికమైన గుణాలు గలవారిగా తెలుసుకో (5,6)

**శ్లో|| ఆహార స్త్వపి సర్వస్య**

**త్రివిధో భవతి ప్రియః |**

**యజ్ఞ స్తప స్తథా దానం**

**తేషాం భేద మిమాంశ్రుణు ||** **(7)**

**తా||** అందరికి ఆహారం కూడా మూడు విధాలుగా ప్రియమవుతుంది. అలాగే యజ్ఞం, దానం, తపస్సులలో కూడా వాటి భేదాన్ని ఇదిగో విను.

**శ్లో|| ఆయుస్సత్త్వ బలారోగ్య**

**సుఖ ప్రీతి వివర్ధనాః |**

**రస్యాః స్నిగ్ధాః స్థిరా హృద్యా**

**ఆహారాస్సాత్త్విక ప్రియాః ||** **(8)**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9538858115

WWW.SRICHALAPATHIRAO.COM

**తా ||** ఆయుస్సు, సత్త్వగుణం, బలం, ఆరోగ్యం, సుఖం, ప్రీతి - వీటిని వృద్ధి చేసేది, రసము గలది, జిడ్డు గలది, జీర్ణమయ్యేది, మనస్సుకు ఇంపితమయ్యేది అయిన ఆహారం సాత్త్వికులకు ఇష్టంగా ఉంటుంది.

**శ్లో||** కట్వామ్ల లవణా త్యుష్ణ
తీక్ష్ణ రూక్ష విదాహినః |
ఆహారా రాజస స్యేష్టాః
దుఃఖ శోకామయ ప్రదాః || (9)

**తా||** చేదు, పులుపు, ఉప్పు, ఎక్కువ వేడి, కారం, ఎండిపోయినవి, దాహం కలిగించేవి, దుఃఖాన్ని, రోగాలను కలిగించే ఆహారం రాజసికులకు ఇష్టంగా ఉంటుంది.

**శ్లో||** యాతయామం గతరసం
పూతి పర్యుషితం చ యత్ |
ఉచ్ఛిష్టమపి చామేధ్యం
భోజనం తామస ప్రియం || (10)

**తా ||** వండిన తర్వాత జాముదాటి పోయినది; రసహీనమైనది(సారం లేనిది), కంపు కొట్టేది, పాచి పోయినది, ఎంగిలిది, భగవంతునికి నివేదించనిది, అయిన భోజనం ఏది గలదో అది తామసికులకు ఇష్టం.

**శ్లో||** అఫలా కాంక్షి భిర్యజ్ఞః
విధి దృష్టో య ఇజ్యతే |


Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9538858115
WWW.SRICHALAPATHIRAO.COM

యష్ట వ్య మే వేతి మనః

స మాధాయ స సాత్త్వికః || (11)

**తా** || ఫలాకాంక్ష లేకుండా, శాస్త్ర విధిని అనుసరించి, తప్పక చేయవలసినది అనే భావంతో, ధర్మమునందు స్థిరచిత్తం కలిగియుండి చేయబడే యజ్ఞం సాత్త్వికయజ్ఞం అవుతుంది.

శ్లో|| అభిసంధాయ తు ఫలం

దంభార్థ మపి చైవ యత్ |

ఇజ్యతే భరత శ్రేష్ట !

తం యజ్ఞం విద్ధి రాజసం || (12)

**తా** || భరత శ్రేష్ఠుడా! ఫలితాన్ని ఆశిస్తూనో, డంబంకోసమో చేయబడేది ఏదైతే ఉన్నదో ఆ యజ్ఞం రాజసికయజ్ఞం అవుతుంది.

శ్లో|| విధిహీన మసృష్టాన్నం

మంత్రం హీన మదక్షిణం |

శ్రద్ధా విరహితం యజ్ఞం

తామసం పరి చక్షతే || (13)

**తా** || శాస్త్రవిధిని పాటించకుండా, అన్నదానం చేయకుండా, మంత్రాలు చదవకుండా, దక్షిణలు సమర్పించకుండా, శ్రద్ధ లేకుండా చేయబడే యజ్ఞం తామసయజ్ఞంగా పరిగణించబడుతుంది.



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9538858115

WWW.SRICHALAPATHIRAO.COM

శ్లో|| దేవ ద్విజ గురు ప్రాజ్ఞ
పూజనం శౌచ మార్జవం |
బ్రహ్మ చర్య మహింసాచ
శారీరం తప ఉచ్యతే || (14)

**తా ||** దేవతలను, ద్విజులను, గురువులను, ప్రాజ్ఞులను పూజించటం, శుచిత్వం, నిజాయితీ, బ్రహ్మచర్యం, అహింస - వీటిని ఆచరిస్తే అదే శారీరక తపస్సు అవుతుంది.

శ్లో|| అనుద్వేగ కరం వాక్యం
సత్యం ప్రియ హితం చయత్ |
స్వాధ్యాయాభ్య సనం చైవ
వాఙ్మయం తప ఉచ్యతే || (15)

**తా||** ఉద్రేకం లేని మాటలు; సత్యమైన, ప్రియం కలిగించే, ఇతరులకు శ్రేయస్సు కలిగించే మాటలు మాట్లాడటం, స్వాధ్యాయాన్ని అభ్యసించటం - ఇవి వాచిక తపస్సు అనబడుతుంది.

శ్లో|| మనః ప్రసాద స్సౌమ్యత్వం
మౌన మాత్మ వినిగ్రహః |
భావ సంశుద్ధి రిత్యేతత్
తపో మానస ముచ్యతే || (16)

**తా||** మనస్సును ప్రసన్నంగా ఉంచటం, క్రూరత్వం లేకుండా శాంతితో ఉండటం, భగవంతుని గూర్చి మననం గావించటం, మనస్సును బాహ్య

**విషయాల నుండి నిగ్రహించటం, పరిశుద్ధ భావాలు కలిగిఉండటం - ఇది మానసిక తపస్సు అనబడుతుంది.**

**శ్లో|| శ్రద్ధయా పరయా తప్తం**
**తపస్త త్రివిధం నరైః ।**
**అఫలా కాంక్షి భిర్యుక్తైః**
**సాత్త్వికం పరిచక్షతే ॥ (17)**

**తా ||** మిక్కిలి శ్రద్ధతో, ఫలాకాంక్ష లేకుండా సమచిత్తంతో కూడి ఆ మూడు విధాలైన తపస్సులను మానవులు ఆచరిస్తే దానిని సాత్త్విక తపస్సు అంటారు.

**శ్లో|| సత్కార మాన పూజార్థం**
**తపో దంభేన చైవయత్ ।**
**క్రియతే తదిహ ప్రోక్తం**
**రాజసం చల మధ్రువం ॥ (18)**

**తా ||** ఇతరులచే సత్కరించబడాలని, పూజింపబడాలనే కోరికతో, దంభంతో మాత్రమే ఏదైతే చేయబడుతుందో ఆ తపస్సును రాజసిక తపస్సు అంటారు. అది నిలకడలేనిది. ఫలితం నమ్మకం లేనిది.

**శ్లో|| మూఢ గ్రాహేణాత్మ నోయత్**
**పీడయా క్రియతే తపః ।**
**పర స్యోత్సాదనార్థం వా**
**తత్తా మస ముదాహృతం ॥ (19)**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9538858115

**తా ||** మూర్ఖపు పట్టుదలతో, తనను తాను హింసించుకుంటూ; లేదా ఇతరులకు పీడాకరంగా చేయబడే తపస్సు ఏది గలదో అది తామసం అని చెప్పబడుతుంది.

**శ్లో||** దాతవ్య మితి యద్దానం
దీయతేఽనుపకారిణే |
దేశే కాలేచ పాత్రే చ
తద్దానం సాత్త్వికం స్మృతం || (20)

**తా ||** దానం చేయటం తన విధి అని భావిస్తూ; దేశ, కాల, పాత్రలను బట్టి, ప్రత్యుపకారం చేసే శక్తి లేని వారికి ఏ దానం చేయబడుతుందో అట్టి దానాన్ని సాత్త్వికదానం అని అంటారు.

**శ్లో||** యత్తు ప్రత్యుపకారార్థం
ఫల ముద్దిశ్య వా పునః |
దీయతే చ పరిక్లిష్టం
తద్దానం రాజసం స్మృతం || (21)

**తా ||** ప్రత్యుపకారాన్ని ఆశించి, ఫలితాన్ని కాంక్షించి, బలవంతంగా గాని – బాధపడుతూ గాని ఏ దానం ఇవ్వబడుతుందో దానిని రాజసికదానం అంటారు.

**శ్లో||** అదేశ కాలే యద్దానం
అపాత్రేభ్యశ్చ దీయతే |



WWW.SRICHALAPATHIRAO.COM

అసత్కృత మవ జ్ఞాతం
త త్తా మస ముదాహృతం || (22)

**తా** || దానం చెయ్యటానికి తగని ప్రదేశంలో, తగని సమయంలో, అర్హులు కాని వారికి - నిరాదరణ పూర్వకంగా, అవమానిస్తూ లేదా హేళన చేస్తూ ఇచ్చే దానం ఏదైతే ఉందో దానిని తామసిక దానం అంటారు.

**శ్లో||** ఓం తత్స దితి నిర్దేశః
బ్రాహ్మణ స్త్రి విధః స్మృతః |
బ్రహ్మణా స్తేన వేదాశ్చ
యజ్ఞాశ్చ విహితాః పురా || (23)

**తా** || ఓం తత్ సత్ అనేవి బ్రహ్మాన్ని(పరమాత్మను) నిర్దేశించి చెప్పే మూడు విధములైన సంకేతాలు. వీటిని అనుసరించియే బ్రాహ్మణులు - వేదాలు - యజ్ఞాలు పూర్వం నిర్ణయించబడ్డాయి.

**శ్లో||** తస్మాదో మిత్యు దాహృత్య
యజ్ఞ దాన తపః క్రియాః |
ప్రవర్తం తే విధానోక్తాః
సతతం బ్రహ్మ వాదినాం || (24)

**తా** || అందువల్ల బ్రహ్మవాదులైనవారు (వేదముల నెరగినవారు) శాస్త్రములందు చెప్పిన ప్రకారం 'ఓం' అంటూ యజ్ఞ దాన తపః క్రియలలో నిమగ్నులై యుంటారు.

WWW.SRICHALAPATHIRAO.COM



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9538858115

శ్లో|| తదిత్య నభి సంధాయ
ఫలం యజ్ఞ తపః క్రియాః ।
దాన క్రియాశ్చ వివిధాః
క్రియంతే మోక్ష కాంక్షిభిః || (25)

తా || మోక్షాన్ని కోరేవారు ఫలితాన్ని ఆశించకుండా 'తత్' అంటూ యజ్ఞాలు, తపస్సులు అనేక రకాల దానాలు చేస్తుంటారు.

శ్లో|| సద్భావే సాధు బావేచ
సదిత్యే తత్ప్ర యుజ్యతే ।
ప్రశస్తే కర్మణి తథా
సచ్ఛబ్దః పార్థ! యుజ్యతే || (26)

తా || 'ఉన్నది' అనే అర్థంలోను, 'మంచిది' అనే అర్థంలోను 'సత్' అనే ఈ పరబ్రహ్మ వాచకాన్ని(పదాన్ని) వాడుతూ ఉంటారు. అలాగే మంచి కర్మలకు ఓ అర్జునా! సత్ అనే శబ్దాన్ని ప్రయోగిస్తుంటారు.

శ్లో|| యజ్ఞే తపసి దానేచ
స్థితి స్సదితి చోచ్యతే ।
కర్మ చైవ తదర్థీయం
సది త్యే వాభి ధీయతే || (27)

తా || యజ్ఞ దాన తపస్సులలో నిష్ట కలిగిఉండటం 'సత్' అని చెప్పబడుతున్నది. భగవత్ ప్రీతి కొరకు చేసే కర్మలను కూడా 'సత్' అనే అంటారు.



WWW.SRICHALAPATHIRAO.COM

శ్లో|| అశ్రద్ధయా హుతం దత్తం
తపస్తప్తం కృతం చ యత్ ।
అసది త్యుచ్యతే పార్ధ!
నచ తత్ప్రేత్య నో ఇహ || (28)

తా || శ్రద్ధ లేకుండా చేసే హోమం, దానం, తపస్సు గాని మరి ఏ ఇతర కర్మలు గాని అసత్ అని చెప్పబడతాయి. అర్జునా! ఆ కర్మలు ఇహంలో గాని, పరంలో గాని ఫలితాన్నివ్వవు.

గద్యం : ఓం తత్ సత్ ఇతి శ్రీమద్భగవద్గీతాసు, ఉపనిషత్సు, బ్రహ్మ విద్యాయాం, యోగ శాస్త్రే, శ్రీకృష్ణార్జున సంవాదే శ్రద్ధాత్రయ విభాగ యోగో నామ సప్త దశోఽధ్యాయః

WWW.SRICHALAPATHIRAO.COM

**Audio CD, Video DVD, Book, Pen Drive, External Hard Disk రూపములలో క్రింద వివరించిన గ్రంథములు (సంపూర్ణ వ్యాఖ్య సహితంగా) మావద్ద అందుబాటులో గలవు**

**I. మహాభారతం : ఆదిపర్వం, సభాపర్వం, అరణ్యపర్వం, విరాటపర్వం, ఉద్యోగపర్వం, భీష్మపర్వం.... శాంతిపర్వం; జీవనసత్యాలు; ధర్మాధర్మ విశ్లేషణ; ద్రౌపది; కర్ణుడు; ప్రశ్నలు – సమాధానములు ; మహాభారతంలోని రామాయణం;**

**II. ఆధ్యాత్మిక గ్రంధములు : కర్మసిద్ధాంతం, జీవుల సుడిగుండాలు, ప్రశాంత జీవనానికి 18 సూత్రములు, మరణాన్ని మంగళప్రదంచేసుకో, ఆధ్యాత్మిక జీవనం, శ్రీ శంకరాద్వైత వ్యాసమాల, ప్రశ్నలు - సమాధానములు;**

**III. ప్రకరణ గ్రంధములు : తత్త్వబోధ, భజగోవిందం, శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం, ఆత్మవిద్యావిలాసం, ఉపదేశసారం, ఆత్మబోధ, అద్వైతసారం, సాధనపంచకం, వివేక చూడామణి, నిర్వాణషట్కం**

**IV. శ్రీమద్భగవద్గీత : 1-18 అధ్యాయములు**

**V. ఉపనిషత్తులు :- ఈశావాస్య, కేన, కఠ, ముండక, మాండూక్య, కైవల్య, గర్భ, సూర్య, దర్శన, తారసార, మహావాక్య, పంచబ్రహ్మ, గోపాలతాపిన్య, వరాహ, శాట్యాయనీ, హయగ్రీవ, దత్తాత్రేయ, గారుడ, కలిసంతరణ, జాబాలి, సౌభాగ్యలక్ష్మి, సరస్వతీరహస్య, బహ్వృచ, ముక్తిక**

**VI.భక్తి: శ్రీమద్భాగవతం,శ్రీనారదభక్తిసూత్రములు,శ్రీకృష్ణఅష్టోత్తరశతనామావళి**

**VII. బ్రహ్మసూత్రములు : శ్రీ బాదరాయణ విరచిత బ్రహ్మసూత్రములు**

WWW.SRICHALAPATHIRAO.COM

**VIII. గురువు :** శ్రీ గురుగీత, గురువు యొక్క అవసరము, ఆషాఢ / గురు / వ్యాస పూర్ణిమ ప్రాధాన్యత, గురువును ఎలా గుర్తించి సేవించాలి, ఎందుకు ?, గురువు పట్ల శిష్యుని కర్తవ్యం, గురూపదేశం, గురువు యొక్క ఆవశ్యకత, గురువు యొక్క అనుగ్రహం ఎందుకు ? ఎలా పొందాలి ?, గురు పాదతీర్థం

**IX. సాధనలు :** పరమార్ధ సాధనలు, సమాధి అభ్యాసం

**X. ఇతర గ్రంథములు :** మహాత్ముల సూక్తులు, ఉత్తమ జీవనవిధానం, పరమార్ధ సాధనలు , మోక్ష సాధనా రహస్యం , ధ్యానం - ప్రయోజనములు, సోఽహం భావన ద్వారా ముక్తి

**XI. మరెన్నో ఇతర గ్రంథములు**

WWW.SRICHALAPATHIRAO.COM

**Please Contact :**

**Website : WWW.SRICHALAPATHIRAO.COM**

**Email : care@srichalapathirao.com**

**Contact : +91 80085 39770 / +91 9538858115**